తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
బుధవారం
22 జనవరి 2025
పేజీలు : 8
Follow :



# అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

◆ జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభలో, ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలి ◆ పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ◆ వేపాలసింగారం ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న కలెక్టర్ ◆ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**హుజూర్ నగర్, జనవరి 21 (జనంసాక్షి):** అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని, పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ మండలం వేపాలసింగారం గ్రామం లో ప్రజాపాలన గ్రామ సభలో ఆర్ డి ఓ శ్రీనివాసులు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించటానికి ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ నాలుగు పథకాలకి అర్హులైన లబ్దిదారులకి అన్ని పథకాలు అందించటమే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు.

**రైతు భరోసా....**

వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమం కొరకు రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేయు ప్రతి ఎకరానికి పెట్టుబడి సహాయానికి 12,000 రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. వేపాలసింగారం గ్రామంలో సాగు చేయని భూములని 15:12 ఎకరాలు సిబ్బంది సర్వే చేసి గుర్తించటం జరిగిందని ఆ భూములకి రైతు భరోసా పథకం వర్తించదని తెలిపారు.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

ప్రజపాలనలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీలకి సంవత్సరానికి రెండు విడతలుగా 12,000 ఆర్థిక సహాయం చేయటానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబడుతుందని తెలిపారు. ఈ పథకం కొరకు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో నమోదు అయి ఉండి 2023-24 ఆర్థిక సంవత్సరం లో కనీసం 20 రోజులు పని చేసి భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని, ఈ గ్రామం లో 93 మందిని గుర్తించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

**నూతన రేషన్ కార్డులు**

రేషన్ కార్డు లేని వారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన 648 దరఖాస్తులను సిబ్బంది సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయటం జరిగిందని, ఈ గ్రామ సభ ద్వారా లబ్ధిదారుల జాబితాను వివరించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

**ఇందిరమ్మ ఇల్లులు**

ఇండ్లు లేని వారు ప్రజాపాలన సభ లో దరఖాస్తులు స్వీకరించటం జరిగిందని ఈ దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి గుడిసెలు, రేకులు, పెంకుటిల్లులు, పక్కా ఇల్లులు, కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని గుర్తించి వారిలో అర్హులైన సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలను 356 మందితో ఒక జాబితా, స్థలం లేని నిరుపేదలను 226 మందితో మరో జాబితాతో ఎంపిక చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు కొరకు ప్రకటించిన లబ్ధిదారుల జాబితా లో పేర్లు లేక పోయినా,ఏమైనా అధికారుల తప్పిద్దాల వల్ల జాబితాలో అర్హులని అనర్హులుగా గుర్తించిన గ్రామ సభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అలాగే ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవకేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తదుపరి సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులైన నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తామని కలెక్టర్ అన్నారు.నేడు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో రైతు భరోసా పథకం కొరకు 2 దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 163 దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డులు 59 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల కొరకు 147 దరఖాస్తులు వచ్చాయని ఇట్టి దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తర్వాత అర్హులని గుర్తిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.



### పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన
## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**చింతకాని , జనవరి 21 (జనంసాక్షి)** ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు కొనసాగుతున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని గ్రామ సభల వద్ద శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా స్దానిక పోలీసులు ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షించారు. చింతకాని మండలం లో నాగులవంచ గ్రామ సభలు సందర్శించి స్దానిక బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్ హెచ్ ఓ లు , సెక్టార్ పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడారు. ,గ్రామ సభ లో చి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఏదైన సమస్యలకు వెంటనే హాజరు కావాలని కమిషనర్ ఆదేశించారు.



## గ్రామ సభల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి

### భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం జనవరి 21 (జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు హామీలను 26న ప్రారంభించనుంది. అయితే కొంతమందికి కొన్ని పథకాలు అమలు కాకపోవడంతో గ్రామ సభలు నిర్వహించి అర్హులైన వారిని ఈ పథకాలకు ఎంపిక చేయనున్నారు. మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక, నరసాపురం, గంగోలు, లక్ష్మీ నగరం గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. అలాగే ప్రజల సలహాలు, సూచనలను తీసుకొని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా బాధ్యతతో లబ్ధిదారుల ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక
## పారదర్శకంగా జరగాలి
### కలెక్టర్ జితేష్ వి పాటిల్



**చంద్రుగొండ, జనవరి 21 ( జనం సాక్షి):** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలను పారదర్శకంగా జరిగే విధంగా అధికారులు చూడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. మంగళవారం మద్దుకూరులో జరుగుతున్న గ్రామసభను ఆకస్మికంగా ఆయన పరిశీలించి మాట్లాడారు. తొలుత పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారుల జాబితాన్ని చదివి గ్రామసభ లో వినిపించారు. ఈ గ్రామ సభలో ఇందిరమ్మ ఇల్లు, ఇందరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పథకాల జాబితాను అందుబాటులో ఉంచడం జరుగుతుందని జాబితాలో పేర్లు రానటువంటి వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హులై ఉండి పేర్లు రానినటువంటి వారు ఎంతమంది ఉన్నా వారి పేర్లు చేర్చడానికి ఎటువంటి అభ్యంతరాలు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని విద్యాచందన, ఎంపీడీవో అశోక్, తహసీల్దార్ సంధ్యారాణి, జిపి సెక్రెటరీ కృష్ణకుమారి, ఏఈఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వే సంపూర్ణంగా పూర్తి కాకుండా హడావిడిగా గ్రామసభలు

## ఇందిరమ్మ కమిటీ( కాంగ్రెస్ నాయకులను) వేదికపై కూర్చుండబెట్టి గ్రామసభలు నడిపిన అధికారులు

## ఇది ప్రజా పాలన అంటూ కాంగ్రెస్ నాయకులతో లిస్టులు తయారు చేయించి గ్రామ సభలో చదివిన అధికారులు



**ముదిగొండ, జనవరి 21, (జనం సాక్షి) :** ముదిగొండ మండలం పరిధిలోని మొదటి రోజు ప్రారంభమైనప్రజా పాలన గ్రామసభలు గందరగోళంగా దారి తీసాయి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం రైతు భరోసా పథకం ఇందిరమ్మ ఇండ్లు అంశాలపై జరిగిన గ్రామ సభలో ఇటీవల అధికారులు నిర్వహించిన సర్వే అర్హుల జాబితా చదువుతుండగా మూకుమ్మడిగా ప్రజలు ప్రజాగ్రహానికి గురయ్యారు ఒకానొక దశలో గ్రామసభలు జరగకుండా అడ్డుకున్నారు పోలీస్ బందోబస్తు మధ్య జరిగిన ఈ సభలో ప్రజలు ఆశాంతం కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత వ్యక్తం చేశారు అధికారులు చివరికి ఇది ఫైనల్ లిస్టులు కావని నిరంత్ర ప్రక్రియనని దరఖాస్తులు మళ్లీ ఇవ్వవచ్చని చెప్పి జారుకున్నారు.లిఅధికారులు సర్వే నిర్వహించిన యాప్ లో ఇంటి స్థలాలు ముందు ఫోటో దించిన కానరాని లబ్ధిదారుల పేర్లులిఅధికారులు సర్వే నిర్వహించింది ఒకటి అర్హుల పేర్లు మరోకరవి గా సభలో ప్రకటించారు ఇవి ఇందిరమ్మ (కాంగ్రెస్ కమిటీ) ఫైనల్స్ చేసిన లిస్టులు అని ప్రజలు గ్రామ సభలో చర్చించుకున్నారు అధికారులు వెళ్లిన తర్వాత ప్రజలు దరఖాస్తులు గ్రామపంచాయతీ కార్యదర్శి ఇచ్చుకున్నారు ఇవి బుట్టదాకలేనని కాంగ్రెస్ పార్టీ నాయకులే చెప్పుకుంటున్నారు. వెంకటాపురంలో జరిగిన గ్రామసభలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కోటి అనంత రాములు ప్రజల తరపున అధికారులను పదేపదే సార్లు పై అంశాలపై నిలేశారు సిపిఎం కాంగ్రెస్ లో మరో వర్గం ఆయనకు మద్దతుగా నిలిచారు పమ్మి మేడేపల్లి మరియు గంధసిరి గ్రామంలో జరిగిన గ్రామ సభల్లో వందల మంది హాజరై అర్హుల జాబితాలో పేర్లు లేకపోవడంతో ఆగ్రహానికి గురై అధికారులపై తమ నిరసన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కమిటీల పెత్తనాన్ని తక్షణమే నిలువరించాలి తక్షణమే నిలువరించాలి.గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీల పెత్తనాన్ని తక్షణమే నిలువరించాలని బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సీనియర్ నాయకులు బంక మల్లయ్య పోట్ల వెంకట ప్రసాద్ డిమాండ్ చేశారు.

## గ్రామసభలు పకడ్బందీగా నిర్వహిస్తున్నాం

**-24వ తేదీ వరకు గ్రామ సభలు**

**-లబ్ధిదారులు గ్రామపంచాయతీలో దరఖాస్తులు అందజేయవచ్చు**

**-లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ**

**- తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీపీ వెంకటేశ్వరరావు**



పినపాక, జనవరి 21(జనం సాక్షి): సంక్షేమ పథకాల అమలుకు గ్రామ,వార్డు సభలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని పినపాక తాసిల్దార్ నరేష్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం అధికారులతో కలిసి 8 గ్రామపంచాయతీలలో గ్రామ, వార్డు సభల నిర్వహణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు(రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈనెల 26 నుంచి అమలు చేయనున్న నేపథ్యంలో 24వ తేదీ వరకు గ్రామ సభలు ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాజరయ్యే ప్రజల కోసం అవసరమైన మౌలిక వసతులు కల్పించామన్నారు. సభ ప్రారంభానికి ముందు ప్రభుత్వం జారీ చేసిన సందేశాన్ని చదివి వినిపించారు. హెల్ప్ డెస్క్ లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి కొత్త దరఖాస్తులు, సర్వే పరిశీలన అభ్యంతరాలను స్వీకరించామని తెలిపారు. పథకాలకు సంబంధించిన జాబితాలు సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ప్రదర్శించామన్నారు. లబ్ధిదారుల ఎంపిక నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ చోట్ల ఏడీఏ తాతారావు, అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సూపరిడెంట్ రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బాలకృష్ణ, రమేష్, ఏపీవో వీరభద్రస్వామి, రెవిన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది, అగ్రికల్చర్ ఆఫీసర్లు, వెలుగు సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మామిడి తోటలకు యాజమాన్యం పద్ధతులు పాటించండి

## చిడపేడలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

## అవగాహన సదస్సులో శాస్త్రవేత్తలు వెల్లడి



**కల్లూరు జనవరి 21 (జనం సాక్షి):** మామిడి తోటలు ప్రస్తుతం పూత దశలో ఉన్నాయని యాజమాన్యం పద్ధతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మామిడి రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. మంగళవారం స్థానిక కాటమనేని రమణయ్య మామిడి తోటలో అవగాహన సదస్సు కల్లూరు ఉద్యాన శాఖ అధికారి ఎన్ నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించాగా శాస్త్రవేత్తలుకే. రవి కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.వి. కే, వి చైతన్య..డ్రిప్ ఇరిగేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ లు యం. లక్ష్మణ్, టి. సుమన్, డి సురేష్ బాబు, రైతులకు అవగాహన కల్పించారు .ప్రస్తుతం మామిడి తోటలు పూత పిందే దశలో ఉందని ఈ దశలో ఎక్కువగా తామర పురుగు, తేనెమంచి పురుగు చీడపీడలు ఆశించి పూతకాండాన్ని రసం పీల్చి పూతలు మాడిపోయే విధంగా నష్టం కలిగిస్తాయని రైతులు వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రైతు అవగాహన సదస్సు ముఖ్య అతిథులుగా పాల్గొన్న పట్టు పరిశ్రమల శాఖ జిల్లా ఉపసంచాలకులు ముత్యాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన పంటలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టిందని మలబరి సాగు చేస్తే రైతులకు ఎన్నో ప్రోత్సాహాలు ప్రభుత్వం అందిస్తుందని, సబ్సిడీ మంజూరు చేస్తుందని రైతుకు రెండు ఎకరాలు భూమి పట్టాభి కలిగి ఉండాలని పట్టా పాస్ పుస్తకం రైతు ఆధార్ కార్డు ఇస్తే అంతా మేమే చూసుకుంటామని అని వివరించారు. ఈ సందర్భంగా మామిడి తోటలో ఉన్న పూతల్లో తామర పురుగు తేనెమంచు పురుగు ఆశించిందని వారికి ప్రత్యక్షంగా చూపిస్తూ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. మామిడికాయ మార్కెట్కు తరలిస్తే మంగుందని వంకలు పెట్టి టన్ను 50 వేలు ఉన్న మామిడికాయలను అతి తక్కువ ధరకే విక్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి రైతులకు సబ్సిడీ పైన ఎరువులు పురుగు మందులు అందించాలని పలువురు రైతులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## అనర్హులను ఎంపిక చేశారు అంటూ గ్రామసభలో

# అధికారులపై ప్రజల ఆగ్రహం

## బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య వాగ్వివాదం





**కల్లూరు జనవరి 21(జనంసాక్షి):** సంక్షేమ పథకాలకు అనర్హులను ఎలా ఎంపిక చేశారు, అర్హులకు అన్యాయం చేస్తారా? లేక గత ప్రభుత్వం అనుసరించిన విధానంలోనే ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తుందా, ? తమకు న్యాయం ఎప్పుడు జరుగుతుంది తమకు సంక్షేమ పథకాలు ఎప్పుడు అందుతాయి అంటూ అర్హులైన లబ్ధిదారులు గ్రామ సభలో తమ ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మేజర్ పంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి దయాగల చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. మండల ప్రత్యేక అధికారి కే సునీత, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పసుమర్తి చంద్రరావు, ఖమ్మం పాటి శ్రీనివాసరావు, పొన్నూరు వెంకటేశ్వరరావు షేక్ మున్ని., ఈవో నందిశెట్టి నాగేశ్వరరావు, ఈజీఎస్ ఏపీవో హేమమాలిని , ఆర్ ఐ ఉమా మహేశ్వర రావు, వ్యవసాయ విస్తరణ అధికారి దీపిక.తదితరులసమక్షంలో గ్రామసభ నిర్వహించారు. మేజర్ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన 848మందికి. రేషన్ కార్డులకు 364మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 46 మంది జాబితా చదివి వినిపించడంతో సభకు హాజరైన నిరుపేదలు ఎంతో ఆశతో తమకు ఇల్లు వస్తుంది ,రేషన్ కార్డు వస్తుంది ,మహిళా భరోసా వస్తుంది , ఆశగా ఎదురు చూశారు. నిరుపేదలకు ఎందుకు అన్యాయం చేస్తున్నారంటూ గ్రామ సభలో ప్రజలు, మాజీ.వార్డ్ సభ్యుడు అప్రోజ్ అధికారులను ప్రశ్నించారు జాబితాను ఎలా తయారు చేశారు అంటూ నిలదీశారు. ఇంటింటి సర్వే చేసేవారు కొంతమంది గృహలకు రాకుండానే వెళ్లారని అన్నారు., . మొత్తం బిఆర్ఎస్ వాళ్ళకే వచ్చాయంటూ ప్రజలు చర్చించుకోవడంతో బిఆర్ఎస్ నాయకులు కి కాంగ్రెస్ నాయకులకు మధ్య వాగ్వివాదం జరిగింది. సెంట్ భూమి లేకుండా కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న తమకు మహిళా భరోసా ఎంపికలో అన్యాయం జరిగిందంటూ కొందరు సభ దృష్టికి తీసుకువచ్చారు. తొలుతసభలో జాబితాలు ప్రకటించకుండానే గ్రామ సభ ముగిసింది అంటూ అధికారులు కార్యాలయాల్లోకి వెళ్ళిపోతుంటే జాబితాలు చదవాలంటు ప్రజలు పట్టు పడటంతో తిరిగి వచ్చి జాబితాలు చదవడంతో గ్రామ సభలో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే తరుణంలో అధికారులు లబ్ధిదారుల ఆవేదనకు సమాధానం ఇస్తూ ఇది నిరంతర ప్రక్రియని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతాయని, అనర్హులు ఎవరైనా ఉంటే తొలగిస్తామని రానివారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దీంతో వందలాదిమంది ప్రజలు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామ సభలో ఏర్పాటుచేసిన దరఖాస్తుల స్వీకరణ ప్రత్యేక కౌంటర్ల వద్ద పలు సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు సమర్పించారు. మండలంలో మొత్తం 10 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు పలు గ్రామపంచాయతీలో అర్హులకు చోటు ఇవ్వలేదంటూ తమకు న్యాయం చేయాలని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు, భాగం ప్రభాకర్ చౌదరి , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ షేక్ బాజీ భాయ్, బొల్లం రామారావు,మైనార్టీ నాయకులు షేక్ ఉస్మాన్ ,తురాబు అలీ, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పాపబత్తిని నగేష్, పి శ్రీనివాసరావు టి సుబ్బారావుపలువురు లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు . అదేవిధంగా ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లక్కినేని రఘు, పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకుల పార్టీ సిపిఐ

**◆స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి ◆ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**



పాల్వంచ, జనవరి 21 (జనంసాక్షి) : పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పునరుద్ఘాటించారు. మంగళవారం నాగారం కాలనీలో సీపీఐ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. పాల్వంచ మండలంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం, పార్టీ పటిష్టతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐకు ప్రాతినిధ్యం వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం 15 మందితో సిపిఐ నాగారం శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా సపవట్ వెంకటరమణ, సహాయ కార్యదర్శిగా సుంకర రంగారావు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ మండల నాయకులు నిమ్మల రాంబాబు, ముత్యాల కిరణ్ కుమార్, లాల్ పాషా, వెంకటరమణ. సుంకర రంగారావు, తేజావత్ హరియా. సపావత్ హరియ. భూక్యా మంగు, భుక్యా అశోక్ కుమార్. కృష్ణ వినోద్, చంద్రయ్య, వీరాచారి భూక్యా బాలు, తేజావత్ పద్మ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ చేతుల మీదుగా భద్రాద్రి క్యాలెండర్ ఆవిష్కరణ

పాల్వంచ, జనవరి 21 (జనంసాక్షి) : జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్ చేతుల మీదుగా టిఎస్‌సిపిఎస్ఇయు భద్రాద్రి క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించడం జరిగింది. జిల్లా కలెక్టరేట్ సముదాయంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్యాలెండర్‌లను పలువురికి అందజేశారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం టిఎస్‌సిపిఎస్ఇయు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సిపిఎస్ యూనియన్ ముఖ్య భాధ్యులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సిపిఎస్‌కి వ్యతిరేకంగా గత 8 సంవత్సరాలుగా టిఎస్‌సిపిఎస్ఇయు చేసిన ఉద్యమాన్ని మరియు సాధించిన గ్రాట్యుటీని ఫ్యామిలీ పేషెంట్ ని గురించి వివరించారు. అలాగే రాబోయే ఏప్రిల్ 1 నుండి కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న యుపిఎస్‌ని వ్యతిరేకిస్తూ టిఎస్‌సిపిఎస్ఇయు ఆధ్వర్యంలో హైదరాబాదులో రాష్ట్రవ్యాప్త ధర్నా నిర్వహించబోతున్నట్లుగా దానికి సన్నాకంగా చేసే కార్యక్రమాల గురించి వివరించారు. ఇకనుండి సిపిఎస్ యూనియన్ నినాదం నో సిపిఎస్– నో యుపిఎస్– ఓన్లీ ఓపిఎస్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా ట్రెజరర్ జానీ మియా, జిల్లా ఉపాధ్యక్షుడు నాగు నాయక్, జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పాల్వంచ మండల అధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా ముఖ్య బాధ్యులు రాంబాబు, కిరణ్, రాజేశ్వరరావు, మురళి, రఘురాం, సుందర్,నరసింహ రావుల తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విద్యా చందన



చంద్రుగొండ, జనవరి 21(జనంసాక్షి): చంద్రుగొండ కేజీబీవీని అదనపు కలెక్టర్ విద్యా చందన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కోడుగుడ్డు పెట్టాల్సి ఉండగా పెట్టకపోవడంతో ఎందుకు పెట్టలేదని అడగటంతో గుడ్లు సరఫరా కాలేదని సాయంత్రం వరకు వస్తాయని ఆమె తెలిపారు. కిటికీలకు మెస్సులు లేకపోవడంతో కోతులు లోపలికి వస్తున్నాయని తాము భయపడాల్సి వస్తుందని వెంటనే మేష్ట్రి ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ను విద్యార్థులు కోరారు. 10 లో, ఇంటర్లో 100% ఉత్తీర్ణత వచ్చేలాగా విద్యార్థులను తీర్చిదిద్దాలని తెలిపారు. వెంటనే మెస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు స్వాతి దంపతుల కూతురు రంగు మణిదీప్తి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ కింద అల్పాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు.అన్నదానం చేయడం మూలంగా అన్నపూర్ణ దేవి, అయ్యప్ప స్వామి అనుగ్రహం లభిస్తుందని అన్నారు.పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక సందర్భాలలో ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.నిరాశ్రయులను చేర దీసి మనకు తోచిన సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ జిల్లా నాయకులు సుంకాని శ్రీనివాస్, మెరిశెట్టి సత్యనారాయణ, తన్నీరు వాసుదేవు, రాఘవ శెట్టి, సింగు జీవన్, వినాయక, శశి కుమార్, భద్రాచలం, యానాల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలి

**బిజెపి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్..**

లక్ష్మీదేవిపల్లి, జనవరి 21: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల అమలు చేసే విధానాలు, అర్హులని ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని బిజెపి లక్ష్మి దేవి పల్లి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియ ను అధికారులు నిష్పక్ష పాతంగా, పారదర్శకంగా చేయాలన్నారు . వ్యక్తి గత స్వలాభాపేక్షకు పోకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయం లో ప్రజలకు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చుటలో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలను ఉంచుకొని పథకాలు అమలు చేయకుండా దరఖాస్తు పేరు తో లబ్దిదారులు ను గందరగోళం చేస్తున్నారని అన్నారు . లబ్ధిదారులకు పథకాలు సమకూర్చుస్తామని జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఓట్లు పొందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల గారడి చేస్తుందని విమర్శించారు. దేశ ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన అనేక పథకాలు చిర స్థాయిగా నిలిచిపోతున్నాయని, పేద ప్రజల సంక్షేమ దృష్టిలో ఉంచుకొని పథకాలు అమలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అమలు చేసే సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో పల్లె స్థాయి నుంచి పట్నం స్థాయి వరకు అన్ని వర్గాల ప్రజలకు సమకూర్చడంలో బిజెపి పాలన ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ. వినోద్ కుమార్. నరసింహారావు. శివకుమార్. మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## నాలుగు రోజులపాటు గ్రామసభలు నిర్వహించాలి

**ఎం బి నర్సారెడ్డి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**



భద్రాచలం, జనవరి 21 (జనంసాక్షి): 2వార్డుల విస్తీర్ణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అతిపెద్ద పంచాయతీగా ఉన్న భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీలో సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు నాలుగు రోజులపాటు గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక నిర్వహించాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుండి ప్రభుత్వం ప్రారంభిస్తున్న నాలుగు పథకాలు నిజమైన అర్హులకు అందాలంటే పట్టణంలోని 20 వార్డులను రోజుకు ఐదు వార్డుల చొప్పున నాలుగు రోజులపాటు గ్రామ సభలు నిర్వహించి, గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను అదేవిధంగా నూతనంగా దరఖాస్తు చేసుకునే లబ్ధిదారుల జాబితాలను తయారు చేసి పారిదర్శకంగా అర్హులను ఎంపిక చేయాలని ఆయన కోరారు. ఇప్పటికే రేషన్ కార్డులు సొంత ఇల్లు లేక వేలాది మంది పేదలు నూతన ప్రభుత్వం పై ఆశగా ఎదురుచూస్తున్నారని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, తదితర సంక్షేమ పథకాలు అందాలంటే అధికారులు హడావుడిగా ఒక్కరోజు గ్రామ సభ పెట్టి గందరగోళానికి గురి చేయవద్దని నర్సారెడ్డి హితవు పలికారు. తక్కువ రోజులలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు సర్వే కొరకు అధికారులు బిఎల్ఓ లను ఒత్తిడికి గురి చేయటం సరైనది కాదని బిఎల్వోలు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10:00 దాకా సర్వే చేయాల్సిన పరిస్థితి వస్తుందని అధికారులు గమనించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మరిన్ని రోజులు పొడిగించి అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని లేని పక్షంలో సిపిఐ ఎం ఆధ్వర్యంలో పోరాటాలు ప్రారంభిస్తామని హెచ్చరించారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక జనంసాక్షి

### జనం సాక్షి క్యాలెండర్ 2025 ఆవిష్కరణ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు మండలం జనవరి:21 (జనంసాక్షి)** జనం సాక్షి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక జనం సాక్షి పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ...నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనది సమాజానికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పత్రికలకు స్వచ్ఛ చాలా ముఖ్యమని వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు పత్రికలకు స్వచ్ఛ ఉండాలని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక జనం సాక్షి ఎవరికి భయపడకుండా నిర్భయంగా వార్తలు వాస్తు జనం సాక్షి పత్రిక ప్రజలకు చేరువఅవుతుందన్నారు. ప్రజలందరి ఆదరాభిమానాలతో పత్రిక రంగంలో నూతన ఒరవడితో అనదికాలంలోనే విశ్వసనియమైన సమాచారాన్ని రాజకీయాలకు అతీతంగా వార్తలలో కానీ, ఎన్నికల సర్వేలలో గల్లి నుండి డిల్లీ వరకు ఎన్నికల ఫలితాలు అచ్చు గుద్దినట్లు పక్కా సమాచారం అందిస్తారని పేర్కొన్నారు. నిత్యం ప్రజల సమస్యల్ని వెలికితీసే పత్రిక అని, ఎవరి పంతన పాడకుండా నిజాలు నిర్భయంగా స్వేచ్ఛగా రాస్తారని అన్నారు. పత్రికల్లో జనం సాక్షి పత్రిక ఒకటి తెలిపారు. జనం సాక్షి పత్రికయాజమాన్యానికి ఇబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు శేఖర్.

# అట్టహాసంగా ఏదులాపురం ఏఐకేఎస్ గ్రామ మహాసభ..

**◦రైతుల పట్ల నరేంద్ర మోడీ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. దండి సురేష్.. ◦ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక..**




**ఖమ్మం రూరల్, జనవరి 21 (జనంసాక్షి)** ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్ ) గ్రామ మహాసభ సోమవారం రాత్రి అటహాసంగా జరిగింది. తొలుత అక్కడ డిబిఆర్ భవన్ వద్ద ఏర్పాటుచేసిన ఏఐకే జెండాను సిపిఐ సీనియర్ నాయకులు మామిండ్ల నిరంజన్ రెడ్డి ఆవిష్కరించారు. మిడ కంటి పెద వెంకట్ రెడ్డి , వెన్నం భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడారు... ప్రధాని మోడీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ రైతుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీంతో రైతులకు ఆదరువు కరువై ఆహార ఉత్పత్తులు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అన్నం పెట్టే రైతన్నకు అండగా నిలిచి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి ఏఐకేఎస్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎదులాపురం గ్రామ ఏఐకేఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మిడకంటి పెద్ద వెంకటరెడ్డి, రామిడి రమేష్, అధ్యక్షునిగా మామిడి సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా బొడ్డు ఉపేందర్, సహాయ కార్యదర్శిగా ఘనపరపు వీరన్న, కార్యదర్శిగా వెన్నం భాస్కర్, ఉపాధ్యక్షులుగా ఎర్ర ప్రభాకర్, వేర్పుల రాములు కోట శ్రీనివాసరెడ్డి, సహాయ కార్యదర్శులుగా బుద్ధి రాధాకృష్ణ ,బుద్ధి వెంకన్న ,ఉపాధ్యక్షులుగా వెంపటి సురేందర్ ,సహాయ కార్యదర్శిగా పొన్నెకంటి అఖిల్, సభ్యులుగా మామిండ్ల నిరంజన్ రెడ్డి ,నారపాటి రామారావు, గంధం రవి, మామిండ్ల నరేందర్ ,ఓరుగంటి రామారావు, దస్తగిరి ,తేలూరి వెంకన్న, శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ,రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బానోతు రామ్ కోటి ,పాలేరు నియోజకవర్గ రైతు సంఘం నాయకులు ఎడ్లపల్లి శంకరయ్య, ఎదులాపురం-వరంగల్ క్రాస్ రోడ్ శాఖా కార్యదర్శులు వెంపటి సురేందర్, రామిడి రమేష్ ,యువజన సంఘం సభ్యులు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి ,ఘనపరపు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సీఐ వై సంజీవరావు బదిలీ



**భద్రాచలం జనవరి 21 (జనం సాక్షి):** భద్రాచలం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ గా విధులు నిర్వహిస్తున్న సీఐ వై సంజీవరావు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో హైదరాబాద్ ఐజీపీ కార్యాలయం మల్టీ జోన్ -1 లో వెయిటింగ్ లిస్ట్ లో ఉన్న బరపటి రమేష్ ను నియమిస్తూ ఐజిపి కార్యాలయం బదిలీ ఉత్తర్వులు జారీ చేసింది. సిఐ సంజీవరావును మల్టీ జోన్ 1లో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొంది.

## శ్రీ జయన రమణ ఇన్స్పిరేషన్ ట్రస్ట్ వితరణ




**భద్రాచలం జనవరి 21 (జనంసాక్షి):** భద్రాచలం లో శ్రీ ట్రస్ట్ 2012 నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగా మంగళవారం తలసేమియా పేషెంట్ అయిన యమ్. తనుష్ కి, భర్తని, కొడుకుని కోల్పోయిన. టి. దేవి కి శ్రీ ట్రస్ట్ చైర్మన్ అయిన జయన మణికంఠ, ట్రెజరర్ జయన మంగతాయరమ్మ నిత్యావసర సరుకులు, బియ్యం, ఒక్కొక్కరికి రూ. 2,500/- నగదు చొప్పున ఇద్దరికి అందజేశారు. తమకు నిత్యవసర సరుకులు ఆర్థిక సాయం అందజేసిన ప్రస్తుత సభ్యులను బాధితులు కొనియాడారు.

# హెల్మెట్ ధరించండి..

**మీ విలువైన ప్రాణాలను కాపాడుకోండి..**

**భద్రాచలం ఎం.వి.ఐ సంగెం వెంకట పుల్లయ్య**



**భద్రాచలం, జనవరి 21 (జనంసాక్షి):** హెల్మెట్ ధరించండి.. మీ విలువైన ప్రాణాలను కాపాడుకోండి.. అని భద్రాచలం ఎంవిఐ సంగెం వెంకట పుల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా రోడ్డు ప్రమాదాలను నివారించడంలో హెల్మెట్ ఆవశ్యకతను ప్రజలకు అందించేందుకు ఆయన వినూత్న ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహన డ్రైవర్లకు హెల్మెట్ ఆవశ్యకతను వివరించారు. బాధ్యత గల పౌరులుగా, తప్పకుండా హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలనే సందేశాన్ని స్పష్టం చేస్తూ, హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేస్తున్న వారికి నమస్కారం చేయడం ద్వారా అవగాహన కల్పించడం చాలా మందిని ఆలోచింపజేసింది. "నన్ను ధరించు - నిన్ను రక్షిస్తా" అంటూ ప్రజల దృష్టిని ఆకర్షించారు. భద్రాచలం ఆర్టీఏ కార్యాలయంనకు వచ్చే దరఖాస్తుదారులు, డ్రైవర్లకు ఉదాహరణలతో అవగాహన కల్పిస్తున్నట్లు వెంకట పుల్లయ్య తెలిపారు. ప్రతిరోజూ జరిగే రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, హెల్మెట్ ధరించడంలో నిర్లక్ష్యం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలకై ప్రజల ఆరాటం పథకాలకై వెల్లువెత్తిన దరఖాస్తులు..

**సంక్షేమ పథకాలు అర్హులకే అందాలని స్థానికుల వినతి**

**ఆందోళన అవసరం లేదు నిరంతర ప్రక్రియగా అర్హులను గుర్తిస్తాం అధికారులు**

**కూసుమంచి జనవరి 21 ( జనంసాక్షి ) :**
తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 26వ తేదీ నుండి నాలుగు సంక్షేమ పథకాలను అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఆయా పథకాలకు సంబంధించి లబ్ధిదారులను గుర్తించడం కోసం ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ను గ్రామసభలలో వచ్చిన అర్జీలను పరిశీలించి అనంతరం ఆయా పథకాలకు సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి సంక్షేమ పథకాలను జనవరి 26వ తేదీ నుండి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో మండలంలోని నేడు పలు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమకు సంబంధించిన ఆయా పథకాలకు సంబంధించి దరఖాస్తులను గ్రామసభ సంబంధిత అధికారులకు అందజేశారు. నరసింహుల గూడెం గ్రామసభలో ఎం పి ఓ రామచంద్రరావు మాట్లాడుతూ ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ఇది నిరంతర ప్రక్రియగ కొనసాగుతుందని దశలవారీగా అందరికీ అందే విధంగా మేము ప్రయత్నం చేస్తామని ఆయన తెలియజేశారు మొదటిరోజు గ్రామసభలు భగవత్వీడు, గట్టుసింగారం, కొత్తూరు, మునిగేపల్లి నరసింహుల గూడెం, పెరికి సింగారం, చౌటపల్లి, మల్లాయిగూడెం, నేలపట్ల, తురకగూడెం గ్రామాలలో ఆయా పంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులు, వ్యవసాయ అధికారులు, రెవిన్యూ సిబ్బంది, మరియు స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి

### గొడిశాల రామనాథం



**పినపాక, జనవరి 21(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందజేయాలనే ఉద్దేశంతో అర్హులను గుర్తించే క్రమంలో చేసిన సర్వేలో భాగంగా ప్రజాపాలన గ్రామ సభల్లో సమర్పించిన దరఖాస్తుల పరిశీలన తర్వాత స్థానిక సెక్రటరీల సహాయంతో చేసిన సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం లోని సింగిరెడ్డిపల్లి, పినపాక గ్రామ సభల్లో పాల్గొని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభలను ఉద్దేశించి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అంద జేయాలని ఉద్దేశంతో ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభలలో జాబితాను ప్రకటించడం జరిగిందని, ప్రతి ఒక్క లబ్ధిదారుడికి న్యాయం చేయాలని, ప్రభుత్వ పథకాలు అందించాలని సదుద్దేశంతో స్థానిక అధికారుల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగిందని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అనేది నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన లబ్ధిదారులు ఇంకా ఎవరైనా ఉంటే తమ దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఇవ్వవచ్చని, అర్హుల జాబితా ఇంతటితో ముగియలేదని తెలిపారు.

# అర్హులైన అందరికి రేషన్ కార్డులు ,ఇండ్లు మంజూరు చేయాలి..

## ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత సముద్రాల నగేష్



**చింతపల్లి జనవరి 21(జనంసాక్షి)** అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని చింతపల్లి బిజేపీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు అర్హులందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని బిజేపీ నిరసన కార్యక్రమం చేశారు .. ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏ టీ కృష్ణ, బిజెపి రాష్ట్ర నాయకులు నక్క వెంకటేష్ యాదవ్ హాజరై ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మంజూరు చేయాలని, రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలని అలాగే కౌలు రైతులు అందరికీ కూడా ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరానికి 12000 రూపాయలు ఇవ్వాలని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పినటువంటి ఆరు గ్యారెంటీలు సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న స్థానిక ఎలక్షన్లలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ లీడర్లని నిలదీస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కుక్కడపు రామకృష్ణ, వెన్నం శేఖర్, ఎండి జహంగీర్, బొడ్డు మహేష్, మోర వెంకటరమణ, గొడుగు శ్రీనివాస్,కుందేల శ్రీశైలం, బిక్కు,భాస్కర్, అభినవ్, కుంభం శ్రీనివాస్ రెడ్డి,భీమేష్, మల్లేష్, రాజు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలన్నీ అందుతాయి




**నల్గొండ బ్యూరో,జనవరి 21,జనంసాక్షి** ప్రజా పాలన గ్రామసభలలో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల జాబితాలలోని పేర్లపై తలెత్తుతున్న అయోమయాన్ని తొలగిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టతనిచ్చారు.ఆయా పథకాల కింద గతంలో చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా వచ్చిన జాబితాను మాత్రమే గ్రామసభలలో చదివి వినిపించడం జరుగుతున్నదని ఆమె స్పష్టం చేశారు.జాబితాలో ఎవరి పేర్లయినా రానట్లయితే కంగారు పడాల్సిన అవసరం లేదని,అందుకే రాష్ట్ర ప్రభుత్వం అలాంటివారి కోసం ప్రత్యేకంగా గ్రామసభలలోనే తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని,వెసులుబాటును కల్పించిందని తెలిపారు.ఒకవేళ గ్రామ సభలలో కూడా దరఖాస్తు సమర్పించలేకపోతే ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపాలిటీలలో అయితే మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన మీ-సేవ కేంద్రాల్లో రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు దరఖాస్తులను సమర్పించవచ్చని ఆమె పునరుద్ఘాటించారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో కొన్నిచోట్ల కొంతమంది వారి పేర్లు జాబితాలో లేవని, జాబితా సరిగా లేదంటూ పేర్కొన్న దృష్ట్యా ఆమె పై వివరణ ఇచ్చారు.పై పథకాలకు వచ్చిన దరఖాస్తులలో నుండి చదివిన పేర్లు మాత్రమేనని,ఎట్టి పరిస్థితులలో అనర్హులు జాబితాలో ఉండరని, అలాగే అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని,ఈ మేరకు జాబితాలలో పేర్లు లేని వారందరూ తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన నిర్వహణ

- అర్హులైన వారందరి దగ్గర నుండి దరఖాస్తుల స్వీకరణ
- దరఖాస్తు చేయని వారు ఉంటే మరల దరఖాస్తు చేసుకునే అవకాశం
- వివిధ వార్డు సభలలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, చైర్ పర్సన్ గెల్లీ అర్చనరవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి





**హుజూర్ నగర్, జనవరి 21 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రారంభించిన ప్రజా పాలనలో భాగంగా మంగళవారం హుజూర్ నగర్ లో ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు, ఏడు వార్డులలో వార్డు సభలలో హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లీ అర్చనరవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి లు పాల్గొని పరిశీలించారు. అనంతరం అర్హుల దగ్గర నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గత పది సంవత్సరాల నుంచి ఇవ్వని రేషన్ కార్డులను, పేద ప్రజలకు ఇవ్వాలని సదుద్దేశంతో ఈ నెల 26నుండి రేషన్ కార్డ్ తో సహా ఇతర పథకాలకు శ్రీకారం చుట్ట నున్నారని, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అర్హుల జాబితా, నూతన రేషన్ కార్డులు వంటి వాటిని జారీ చేయడానికి అర్హులైన వారి అందరి దగ్గర నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని, రైతుబంధు నుండి అనర్హుల జాబితాను వార్డుల వారీగా విడుదల చేయడం జరిగిందని, ఎవరైనా లబ్ధిదారులు ఉంటే మరల అప్లై చేసుకోవచ్చుని, దరఖాస్తు చేయని వారు ఉంటే మరల దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ఈ నాలుగు రోజులపాటు ఇవ్వనున్నామని, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు లబ్ధిదారి జాబితానూ విడుదల చేయడం జరిగిందని, ఎవరి పేరు ఆయన రాని యెడల వారు కూడా మరల అప్లై చేసుకోవచ్చు అని వారు తెలియజేశారు. 21 నుండి 24 వరకు కూడా అందుబాటులో లేని వారికి కూడా స్థానిక మున్సిపాలిటీలో హెల్ప్ డేస్ ఏర్పాటు చేసి ఆ తర్వాత కూడా దరఖాస్తులు స్వీకరించనున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సులువ చంద్రశేఖర్, పగిడి నాగేంద్రబాబు, కడియాల రామకృష్ణ, వార్డు అధ్యక్షులు, వ్యవసాయ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఆయా వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం

**కనగల్లు. జనవరి 21 (జనంసాక్షి):** మండలంలోని పొనుగోడు గ్రామంలో పొనుగోడు ప్రీమియర్ లీగ్ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను గత పది రోజులుగా నిర్వహించారు జిల్లా నలుమూలల నుంచి 30 టీములు పాల్గొని హోరా హోరీగా తలపడ్డాయి ఈ పోటీలలో కోటయ్య గూడెం మొదటి విజేతగా నిలబడడంతో వారికి దొంతర బోయిన శంకరయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు డి శివకుమార్ 20వేల విలువతో కూడిన సీల్డ్ ను బహుకరించారు రెండవ టీం పొనుగోడు టీం గెలవడంతో ఆర్టిఏ జిల్లా సభ్యుడు కే రాజారెడ్డి 15 వేల రూపాయల షీల్డ్ ను అందజేశారు మూడవ బహుమతి కనగల్లు టీంకు బండమీది వెంకన్న తిరుమలమ్మ దంపతుల కుమార్తె స్వర్గీయ వాణి పేరున 5 వేల రూపాయల సీల్డ్ ను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పర్సనబోయిన రాజీవ్ మాజీ సర్పంచ్ మెరుగు శివయ్య రామచంద్రపురం మాజీ ఉపసర్పంచ్ ఏమి రెడ్డి దిలీప్ రెడ్డి బండమీది పిచ్చయ్యకాంగ్రెస్ యువజన నాయకులు మార్గం సత్యనారాయణ యాకాలపు చంద్రశేఖర్ వెంకన్న మల్లికార్జున్ రాజు ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆటలతో ఆనందం కలుగుతుంది

**నల్లగొండ బ్యూరో,జనవరి 21, జనంసాక్షి** నిరంతరం వృత్తిలో నిమగ్నమయ్యే న్యాయమూర్తులకు, న్యాయవాదులకు న్యాయశాఖ ఉద్యోగులకు,ఆటలతో ఆనందం కలుగుతుందని, జిల్లా జడ్జి ఎం నాగరాజు అన్నారు.గణతంత్ర దినోత్సవ సందర్భంగా నా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెస్ క్యారం బోర్డ్ క్రీడా పోటీలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ప్రశాంతత పొందవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు సంపూర్ణానంద్, దుర్గాప్రసాద్,విశ్వనాథ్ కులకర్ణి, బార్అసోసియేషన్ అధ్యక్షులు సిరిగిరి వెంకటరెడ్డి, కార్యదర్శి గిరి లింగయ్య గౌడ్, క్రీడల కార్యదర్శి సూర్య చంద్రశేఖర రావు,మహిళా కార్యదర్శి నా%శీ%పల్లి భాగ్య, న్యాయవాదులు నూకల నరసింహారెడ్డి,ఆర్ ఠాగూర్ , భీమ అర్జున్ రెడ్డి,శ్రీనివాస్ చక్రవర్తి,నూకల సంధ్యారాణి, నఫీజ్,ఫాతిమా ,భవాని, ప్రియాంక,అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

### నాలుగో విడత రుణమాఫీ నిధుల విడుదల పట్ల

# హర్షం వ్యక్తం

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ టౌన్ జనవరి 21 (జనంసాక్షి)** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వం అర్హులైన రైతులకు నాలుగో విడత రుణమాఫీ నిధులు విడుదల చేసిన సందర్భంగా రైతుల పక్షాన వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పిఏసిఎస్ పరిధిలోని 154 మంది రైతులు తీసుకున్న 92 లక్షలు మాఫీ చేసిన సందర్భంగా ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. రెండు లక్షల పైన తీసుకున్న రుణాలు ఇంకా అనేక కారణాల చేత మిగిలి ఉన్న రైతుల రుణాలు కూడా త్వరలోనే మాఫీ అవుతాయన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరి రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# ప్రభుత్వ పథకాలన్నీ అర్హులైన పేదలు అందరికీ అందించాలి..

**సంస్థాన్ నారాయణపురం (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం జరుపుతున్న గ్రామసభలలో గ్రామాలలో ఉన్నటువంటి నిరుపేదలు అర్హులైనటువంటి అందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కానీ. రైతు భరోసా కానీ. కొత్త రేషన్ కార్డులు ఇచ్చే విషయంలో కానీ. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేదాంట్లో కానీ గ్రామ సభలో స్పష్టంగా వచ్చిన అధికారులు ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పాలని అట్లాగే గ్రామాలలో ప్రజలు ఇంకా గందరగోళానికి గురవుతున్నారని నాకు ఇల్లు రాలేదని రేషన్ కార్డు రాలేదని ఇల్లు లేకున్నా ఇల్లు వస్తదేమో అని ఆశతో ఉన్న అధికారులు చదివే పేర్లలో నా పేరు రాలేదని చిమిరాల్లో జరిగే గ్రామసభలో పేదలు ఆవేదనకు గురవు తున్నారు. అందుకని ప్రతి గ్రామంలో రేషన్ కార్డుల విషయంలో గాని రైతు భరోసా విషయంలో గానీ ఇందిరమ్మండ్ల విషయంలో గాని స్పష్టమైన సమాచారాన్ని అధికారులు ఇవ్వాలని లేనియెడల అర్హులైన నిరుపేదలు ఆవేదన గురవుతున్నారు అని దీనిని పక్షపాతం లేకుండా ప్రతి గ్రామంలో అర్హులైన వారందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు వృద్ధాప్య వికలాంగులు పెన్షన్స్ రానివారు ఇంకా ఉన్నారని వారికి వెంటనే మంజూర ఇవ్వాలని అట్లాగే కొత్తగా పెళ్లయిన వారికి రేషన్ కార్డు కావాలని, దరఖాస్తులు పెట్టుకున్నారని పెట్టుకున్న వారందరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుంటోజు. శ్రీనివాసచారి. పార్టీ సీనియర్ నాయకులు



తుమ్మల నర్సిరెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెపల్లి లలిత, మండల కమిటీ సభ్యులు సురవి కృష్ణమూర్తి, గ్రామ కార్యదర్శి ధవళ జంగయ్య, శాఖ కార్యదర్శి సిలువ కృష్ణమూర్తి, సుర్కంటి మహేందర్ రెడ్డి, ఆరుట్ల రాజు, మనలోజు విశ్వనాథం, ఆరుట్ల శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రమావత్ బిచ్య నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**పి.ఏ.పల్లి,జనవరి21(జనంసాక్షి)**

ఉమ్మడి పి.ఏ.పల్లి మండల పరిధిలోని మాదాపురం గ్రామానికి చెందిన రమావత్ బిచ్య నాయక్ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి స్వగృహంలో రమావత్ బిచ్య నాయక్ గారి భౌతిక కాయానికి దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలా బాధాకరమని ఆయన అన్నారు.ఆయన వెంట నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం రెడ్డి,వడ్లపల్లి చంద్రారెడ్డి,కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బోయ సుధాకర్ రెడ్డి,చాట్లపర్తి రుక్మారెడ్డి,శేఖర్ రెడ్డి, పడాల సైదులు,కొమ్ము గిరి బాబు, బాలకృష్ణ, మహేష్ తదితరులు ఉన్నారు.

## మున్సిపాల్టీ లో జనరల్ బాడి సమావేశం

నేరేడుచర్ల (జనంసాక్షి) : మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషికి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు.



మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మున్సిపాలిటీలో 21 అంశాలపై జనరల్ బాడీ ఆమోదం తెలిపిందన్నారు.రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేశాడన్నారు.అన్ని వార్డులలో సీసీ రోడ్లు,డ్రైనేజీలు,స్ట్రీట్ లైట్లు నిర్మించామని,15 కోట్లతో పట్టణ అభివృద్ధి పనులను మరో వారంలో ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీగా పథకాల అమలును ప్రజలకు తెలియజేయాలన్నారు.రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా,వ్యవసాయ కూలీ భరోసా, అన్ని పథకాలు అమలు అవుతాయన్నారు.పెండింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత,మున్సిపల్ కమిషనర్, అశోక్ రెడ్డి,వార్డుల కౌన్సిలర్లు, కోణతం వెంకట్ రెడ్డి, నాగయ్య, షహనాజ్, భాషా, జితేందర్ రెడ్డి, సాయిరాం,సుగుణమ్మ, సరిత,లలిత, నాగవేణి,సులోచన,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## 7 గ్రామాలలో లబ్ధిదారుల గుర్తింపు గ్రామ సభలు

**మాడ్గులపల్లి జనవరి 21 (జనంసాక్షి):**



తెలంగాణరాష్ట్రప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కొత్త రేషన్ కార్డులు,రైతుభరోసా, ఇందిరమ్మ గృహాలు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం కోసం మంగళవారం మాడ్గులపల్లి మండలంలోని 7 గ్రామ పంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలను నిర్వహించారు.ఆయాగ్రామపంచాయతీలకు నియమించిన అధికారులు,కేశవపురం – ఏపీఎం చంద్రశేఖర్, మాచనపల్లి –ఎంపీడీఓ తిరుమలస్వామి, గోపాల పురం– ఎంఇఓ సిహెచ్. వెంకటమ్మ, కన్నేకల్–తహసి ల్దార్, ఎస్.సురేష్, గారకుంట పాలెం ఎంపీఓ సంగీత, అభంగాపురం – ఏపీఓ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, దాచారం ఎంఇఓ సిహెచ్.వెంకటమ్మ, సమక్షంలో గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు పథకాలకు అర్హులైన లబ్ధిదారుల జాబితాను వెల్లడించి ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు. ఉదయం 9:30 నుండి, సాయంత్రం 4:30 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో జరిగినగ్రామ సభలలో ప్రభుత్వ పథకాల అర్హుల జాబితాలో పేరు లేని ప్రజలు తిరిగిదరఖాస్తులుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**చర్ల మండలం జనం సాక్షి**



మండలం కత్తి గూడెం గ్రామపంచాయతీలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ యొక్క గ్రామసభను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు పాల్గొని ప్రజల సలహాలు, సూచనలతో తీసుకొని ఎలాంటి పొరపాట్లు జరగకుండా బాధ్యతతో లబ్ధిదారుల ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి సిరపురపు శివ తిరుమల మర్రి మురళీ శ్రీనివాసరెడ్డి కొసరాజు రాజా కాలం ఈశ్వర్ పెద్దిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నిజమైనలబ్ధిదారులను విస్మరించిన ప్రజాపాలన

### సిపిఎం నేత రొండి శ్రీనివాస్

**వేములపల్లి జనవరి 21 (జనంసాక్షి):** ప్రభుత్వపథకాలనుఅందించేందుకులబ్ధిదారులనుగుర్తించడం కోసం ఏర్పాటు చేసిన గ్రామసభల లో నిజమైన లబ్ధిదారులనువిస్మరిస్తున్నారని సిపిఎం జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ ఆరోపించారు. వేములపల్లి మండలం బుగ్గబావి గూడెం గ్రామ పంచాయతీలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులుఅందిం చేందుకునిరుపేదలలనుగుర్తించకుండాఆస్తిపాస్తులు ఉన్నటు వంటిసంపన్న వర్గాలకు అధికారపార్టీ నాయకులు కార్యకర్తలను గుర్తించడం శోచనీ యమన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింప ువిషయంలో140 మంది అర్హులపేర్లు గుర్తించడంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్నారు. ప్రజా పాలనలో ప్రకటించిన లబ్ధిదారులపేర్లు వాస్తవంగా అంతకుముందు ప్రజాపాలన, ప్రజావాణి లలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకి ఎలాంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. అధికార పార్టీ నాయకులసహకారంతో గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది రేషన్ కార్డులు, ఇందిరమ్మఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా లబ్ధిదారుల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. అయినప్పటికీ లబ్ధిదారుల పేర్లను ప్రకటించే పరిస్థితి లేదని,ఈ జాబితాను పునఃపరిశీలించి నిజమైన అర్హులకిప్రభుత్వపథకాలు అందించేలా అధికారులు వ్యవహరించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రెడ్డబోయిన యాదయ్య ఇసరం మణిదీప్ పుట్ట జానయ్య పుట్ట వెంకన్న మోదుగు శైలజ అని రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పథకాల ఎంపిక నిరంతర ప్రక్రియ

**కనగల్లు జనవరి 21 (జనంసాక్షి)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారులకు అందుతాయని ఇది నిరంతర ప్రక్రియ అని మండల ప్రత్యేక అధికారి సీఈఓ జి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజా పాలన గ్రామసభల నిర్వహణలో భాగంగా మంగళవారం జియడవెల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు ఆయనహాజరై మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించి అర్హత ఉన్న కుటుంబాన్ని పారదర్శకంగా ఎంపిక జరిగేలా చూస్తానని తెలిపారు. గ్రామ సభలలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల లబ్ధిదారుల పేర్లను అధికారులు సభలలో అధికారు లు చదివి సభలలో జాబితా లు చదువుతున్న సమయంలో పేర్లు లేని వారు ఒకానొక సందర్భంలో గొడవకు దిగగా వారికి అధికారులు సర్ది చెప్పి రానివారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. జి ఎడవల్లి లోతాసిల్దార్ పద్మ. ఏం గౌరారంలో ఎంపీడీవో సిటి జయరాం లింగాలగూడెం ఏఓ అమరేందర్ గౌడ్ దొరే పల్లిలో పి ఆర్ ఏ ఈ రామకృష్ణ బాబా సాహెబ్ గూడెం లో ఎంపీ ఓ కే సుమలత బోయలపల్లిలో సుపరి డెంట్ అండా లు లింగాల గూడెం లో ఎం ఈ ఓ పద్మ ఎస్ లింగోటంలో డిటి పార్వతమ్మ ఏ ఈ ఓ లు విజయలక్ష్మి నవీన్ అభిలాష్ రెడ్డి మౌనిక పంచాయతీ కార్యదర్శులు కాశిం. రాధిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు గ్రామ సభల్లో పారదర్శకంగా జరగాలి

## సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి




**రామన్నపేట, జనవరి 21 (జనంసాక్షి):** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం మండలంలో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో అధికారులు ప్రకటించిన అర్హుల లిస్టు తప్పులతడకగా ఉండి పేదలను గందరగోళపరిచే విధంగా ఉందని గ్రామ సభలు పారదర్శకంగా జరగడం లేదని సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య తెలిపారు. సిపిఎం మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు కోసం మంగళవారం పల్లివాడ, ఇస్కిళ్ల, లక్ష్మాపురం, నీర్నెముల, బాచుప్పల గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించగా దరఖాస్తు చేసుకున్న సంఖ్యకు అర్హుల సంఖ్యకు పొంతన లేకుండా ఉందన్నారు. అనేక మందిని అనర్హులను జాబితాలో చేర్చి నిజమైన అర్హులను కనీసం ప్రకటించడం లేదని అన్నారు.రేషన్ కార్డులు గతంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే రావడం జరిగిందని ప్రజా పాలన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోలేదని తెలిపారు. దీని మూలంగా గ్రామాల్లో చాలామంది గందరగోళపడుతున్నారని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఉపాధి కూలీలకు ఇచ్చే 12 వేల రూపాయల లో అనేక షరతులు పెట్టి దానిని కూడా పేద ప్రజలకు దూరం చేస్తున్నారని అన్నారు. గ్రామ సభలు పెట్టి అర్హులను ప్రకటిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం కేవలం దరఖాస్తు చేసుకున్న వారిని మాత్రమే పేర్లు ప్రకటించి తూతూ మంత్రంగా గ్రామసభల ముగిస్తున్నారనిన్నారు. అధికారుల నిలదీస్తే సమాధానం చెప్పకుండా దాటవేసి వెళ్తున్నారని ఇవేం గ్రామ సభలని ప్రశ్నించారు. రేపటి నుండి జరగబోయే గ్రామసభలు పారదర్శకంగా నిర్వహించకుంటే గ్రామ సభలను అడ్డుకుంటామని అర్హత కలిగిన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందివ్వాలని అర్హత లేని వారిని రాజకీయ జోక్యంతో పథకాలు అందిస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిన ఆనంద్, కల్లూరి నగేష్, కందుల హనుమంతు, గన్నబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్,గొరిగే సోములు,నీల ఐలయ్య,పల్లె సత్యం, గట్టు జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే.. మందుల సామేలు..

### కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా నిర్మాణం..

**తుంగతుర్తి జనవరి 21 (జనంసాక్షి)** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి పనులను త్వరితగతిన పూర్తి చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు తన శక్తి వంచన మేర ప్రయత్నం చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. మంగళవారం.తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని 100 పడకల ప్రాంతీయ ఆస్పత్రి గా రూ.45 కోట్లతో విస్తరించే పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మితమవుతున్న ఆసుపత్రి కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు 24 గంటలు ఉచిత వైద్య సేవలు అందించేందుకు తాను కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను ఆసుపత్రి పరిశీలనకు తీసుకువస్తానని తెలిపారు. వంద పడకల ఆసుపత్రి పనులు పూర్తయితే మండల ప్రజలతో పాటు పరిసర మండలాల పేద ప్రజలందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు సుంకరీ జనార్ధన్, ఎల్సోజు నరేష్, కలకోట్ల మల్లేష్, మాచర్ల అనిల్,మంగళపల్లి నాగరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో గెలుపు ఓటములు సహజం..

### సంకినేని వరుణ్ రావు.. బీజేవైఎం రాష్ట్ర నాయకులు..

**తుంగతుర్తి జనవరి 21 (జనంసాక్షి)** క్రీడలలో గెలుపోటములు సహజమని బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు అన్నారు మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో సంకినేని కమలమ్మ రామారావు గార్ల స్మారకార్థం రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. క్రీడలు నిర్వహించడం వల్ల క్రీడాకారులలో స్నేహభావంతో పాటు దేహదారుద్యాన్ని పెంపొందించడంలో ఉపయోగపడతాయన్నారు. క్రీడలలో ఓడినవారు నిరాశకు గురికా వద్దన్నారు ఈ మేరకు క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ప్రథమ బహుమతి సాధించిన క్రికెట్ 30000 నగదు షీల్డ్ ను ద్వితీయ బహుమతి సాధించిన జట్టుకి 20000 నగదు మరియు షీల్డ్, తృతీయ బహుమతి సాధించిన సూర్యాపేట జట్టికి 10000 నగదు మరియి షేల్డ్ ను బహుకరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో%దీయజూ% జిల్లా ప్రధాన కార్యాదర్శి మల్లెపాక సాయిబాబు గారు మండల అధ్యక్షులు నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్, %దీభూ% నాయకులు సాయికృష్ణ, వెంకన్న, నవీన్, రావణ్, మహేష్, అనిల్, బాషా తదితరులు పాల్గొన్నారు.






## ఎన్నికల సర్వేలకు కేరాఫ్ జనంసాక్షి దినపత్రిక

### జనం సాక్షి క్యాలెండర్ ను ఆవిష్కరించిన తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఎంపీడీవో హస్సిం..

**ఆత్మకూర్ (యస్ )జనం సాక్షి** సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్,ఎంపీడీవో హస్సిం జంసాక్షి నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పత్రిక యాజమాన్యాలు పనిచేయాలని వాస్తవిక విషయాలతో కూడిన కథనాలను ప్రచురించే విధముగా పత్రికా యాజమాన్యాలు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక జనం సాక్షి దినపత్రిక ఎన్నికల సర్వేలకు కేరాఫ్ అని అభినందించారు . ఈ కార్యక్రమం లో ఎంపీవో బీసు రాజేష్, ఏపిఓ ఈశ్వర్, జెఏసి మండల కన్వీనర్ ఆంధ్ర జ్యోతి దినపత్రిక మండల రిపోర్టర్ భూపతి రాములు, జనం సాక్షి మండల రిపోర్టర్ మూల వేంకటగిరి, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కొండమల్లేపల్లి మండల కేంద్రంలో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలి

**కొండమల్లేపల్లి, జనవరి 21 జనంసాక్షి :** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలని మంగళవారం గ్రామ పంచాయతి కార్యాలయంలో ఈఓ డాకు నాయక్ ను కలిసి వినతి పత్రం అందించిన శివాజీ ఉత్సవ సమితి సభ్యులు.వేలమంది ప్రయాణం చేసే నిత్యం రద్దీగా ఉండే పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం పెట్టాలని శివాజీ ఉత్సవ సమితి నిర్ణయించుకొని గ్రామ పంచాయతీ ఈఓకు విగ్రహ నిర్మాణానికి స్థలంతోపాటు అనుమతి కేటాయించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా కులాలకతీతంగా సానుకూలంగా స్పందించి సహకరించాలని ఉత్సవ సమితి కోరింది ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ ముడిగ శేఖర్ యాదవ్, గంట శ్రీను, మల్లేష్, దాసు, లింగం, భరత్, సాయి, సురేష్, అనిల్, నాని, కిరణ్, శంకర్, బన్నీ, యాదయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ సభ నిర్వహణ..

### తహసిల్దార్ పి.దయానంద్, ఎంపీడీవో శేషు కుమార్..

### అర్ధాంతరంగా ముగిసిన కొత్తగూడెం గ్రామసభ..

**తుంగతుర్తి జనవరి 21 (జనంసాక్షి)** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శేషు కుమార్ తహసిల్దార్ దయానంద్ అన్నారు. మంగళవారం మండలంలోని సింగారం తండా, కొత్తగూడెం, రావులపల్లి ఎక్స్ రోడ్ గ్రామాల్లో సంక్షేమ పథకాల అమలుపై ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి నాగుల్ నాయక్ తో కలిసి వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రభుత్వం చేపట్టిన సర్వేల ఆధారంగా జాబితాలో నమోదైన వారికి సంక్షేమ పథకాలు వంద శాతం అందుతాయని,ఇందులో ప్రజలెవరూ ఎలాంటి సందేహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామసభ అధికారులు ప్రకటించిన లిస్టులో తమ పేర్లు ఎందుకు లేవని అర్హులైన లబ్ధిదారులు అధికారులను ప్రశ్నించారు దీంతో లబ్ధిదారులు ఆందోళన చేయడంతో అధికారులు కేవలం రెండు అంశాలు మాత్రమే సభలో ప్రస్తావించి వెళ్లిపోవడంతో సభార్ధవంతరంగా ముగిసింది దీంతో లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేశారు



గ్రామాల్లోనీ ప్రజలు ఎన్నికల హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు ఏమైనాయి, రేషన్ కార్డులు. రైతు భరోసా తదితర విషయాలపై అధికారులను గ్రామ సభలలో నిలదీశారు. ప్రజలు వేసిన ప్రశ్నలకు అధికారులు ఓపికతో సమాధానం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సందీప్, ఆర్ఐ రవీందర్ రెడ్డి, ఏపీవో కృష్ణ, ఏపీఎం రాంబాబు,ఆయా గ్రామాల కార్యదర్శులు నర్సింగ్... జగదీష్, ఏ ఈ ఓ లు,వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# గుర్రంపోడు మండలంలో మొదలైన గ్రామసభలు..

**గుర్రంపోడు జనవరి 21 జనంసాక్షి :**
మండలంలోని మక్కపల్లి, పోచంపల్లి, పాల్వాయి, మైలాపురం,చేపూరు, కోయగూరోని బావి,జూనుతుల, ఆమలూర్,బొల్లారం గ్రామాలలో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు.గ్రామ సభలలో మండల ప్రత్యేకాధికారి,జిల్లా పౌర సరఫరాల అధికారి వి.వెంకటేశ్వర్లు హజరై మాట్లాడారు.ఇప్పటి వరకు ప్రభుత్వ పథకాలు అందనివారు ఈ గ్రామ సభల ద్వారా మళ్లీ ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తమశీల్దార్ ఎం.డీ ఫరీదుద్దీన్, ఎంపీడీఓ మంజుల,సివిల్ సప్లై ఆర్.ఐ రావుల సైదులు గౌడ్,మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి,ఎంపీఓ పద్మ, ఏపీఎం యాదయ్య,ఏఈలు కిరణ్ రెడ్డి, శ్రీనివాస్ రావు,చంద్రప్రకాష్ రెడ్డి,పీఆర్ ఏఈ శ్రీనివాస్ రావు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో గ్రామ సభలలో రభస



**చిట్యాల జనవరి 21(జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం మంగళవారం మండలంలోని పెట్టి ఎలికట్టే, వేంబాయి,ఏపూరు గ్రామాలలో అధికారులు నిర్వహించిన గ్రామసభల్లో లబ్ధిదారుల లిస్టు ప్రకటించడంతో గ్రామస్తులు అధికారులను నిజమైన లబ్ధిదారుల పేర్లు రాలేదని అధికారులను ప్రశ్నించారు. కొద్దిసేపు అధికారులకు గ్రామాల ప్రజలకు వాగిద్వాదం చోటుచేసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులకు అధికార పార్టీ నాయకుల వాళ్ల పేర్లే ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధి కూలీలకు కాకుండా భూయజమానులను భరోసా కోసం ఎంపిక చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని పేర్లు రాని వాళ్లు మరల దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, అగ్రికల్చర్ అధికారి పగిడిమర్రి గిరిబాబు ఇతర అధికారులు ఉన్నారు.





# బడి ఈడు పిల్లలను పనులలో చేర్చుకుంటే కఠిన చర్యలు

**కొండమల్లేపల్లి, జనవరి 21 జనంసాక్షి :**
కొండమల్లేపల్లి మండల పరిధిలో బడి బయట ఉండే పిల్లలను గుర్తించే ప్రత్యేక డ్రైవ్ లో బాగంగా సర్వేను జనవరి 10 నుంచి 25 వరకు నిర్వహించబడుతుంది.ఇందులో బాగంగా ప్రత్యేకంగా బడి ఈడూ, బడికి దూరంగ ఉంటున్న పిల్లలను గుర్తించి దగ్గరలో ఉండే బడిలో చేర్పించాలని జిల్లా అధికారుల, మండల విద్యాధికారి ఆదేశాలతో ఇటుక బట్టిల దగ్గర ఉండే పిల్లలను గుర్తించి దగ్గరలో ఉండే పాఠశాలలో చేర్పించాలని సర్వే నిర్వహిస్తున్నామని జమీర్ హుస్సేన్, శివ శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# అపార్ ఐడి జనరేట్ చేసుకోవాలి

## మండల విద్యాధికారి నాగేశ్వరరావు



**కొండమల్లేపల్లి, జనవరి 21 జనంసాక్షి :**
కొండమల్లేపల్లి మండల పరిధిలో ఉన్నటువంటి ప్రతి విద్యార్థిని, విద్యార్థులు తప్పనిసరిగా అపార్ ఐడి జనరేట్ చేసుకోవాలని మండల విద్యాధికారి అర.నాగేశ్వరరావు అన్నారు.మండల పరిధిలో ఉన్నటువంటి అన్ని యాజమాన్యాల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, రేసిడేన్శియల్స్ ఆశ్రమాలలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థికి వారి పూర్తి వివరాలను అడ్మిషన్, అదార్ కార్డు లను పరిశీలించి రెండిటిలో వివరాలు ఒకేలా ఉండేలా ధ్రువీకరించుకొని తదుపరి తల్లిదండ్రుల నుంచి అంగీకార పత్రాలు తీసుకునిన తదుపరి మాత్రమె అపార్ ఐడి జనరేట్ చేయాలని, తదుపరి విద్యార్థులు ఉన్నత విధ్యనబ్యసించే క్రమములో అపార్ ఉపయోగకరంగా విద్యార్థులకు అందిస్తుందని మంగళవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో మారం శివ శంకర్, జమీర్ హుస్సేన్, దారం శ్రీనివాస్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ గా గెల్లి లక్ష్మీ ప్రసన్న

**నేరేడుచర్ల,జనవరి 21 (జనంసాక్షి):**
వాసవి క్లబ్ డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ గా నేరేడుచర్లకు చెందిన గెల్లి లక్ష్మీ ప్రసన్నను వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి మంగళవారం నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలలో లక్ష్మీ ప్రసన్న పాల్గొని విశేష రీతిలో సేవలు



అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ పదవిలో తనను నియమించిన వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మీ ప్రసన్న నియామకం పట్ల వాసవి, వనిత క్లబ్బులు, ఆర్య వైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డ్,ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

## మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్



**రామన్నపేట, జనవరి 21 (జనంసాక్షి) :**
అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు అందజేయాలని, అధికార పార్టీ నేతలకు కాకుండా అర్హులైన నిరుపేదలకే అందేటట్టు చూడాలని మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే రైతులందరికీ రైతు బంధు ఇవ్వాలని, కౌలు రైతులకు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరానికి 12,000 ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పినటువంటి ఆరు గ్యారంటీలు సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని అన్నారు.

# ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన

# అభివృద్ధికి నిరంతర కృషి చేస్తాం



**హుజూర్ నగర్, జనవరి 21 (జనంసాక్షి)**
పట్టణంలోని 19 వార్డ్ కు శ్రీనగర్ కాలనీ అని నామకరణం చేస్తూ సుమారు 8 లక్షల వ్యయంతో ఆర్చి నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. హుజూర్ నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, దొంతగాని శీను, కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రముఖులు, డాక్టర్స్, రిటైర్ ఉద్యోగస్తులు, వార్డు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 19 వార్డు కౌన్సిలర్ అట్లూరి హరిబాబు మంజుల, ఎండి. అజీజ్ పాషా, డాక్టర్ మనోహర్, కస్తాల శ్రవణ్ కుమార్, చిలక బత్తిని సౌజన్య, గుండా ఫణి కుమారి, గల్లా వెంకటేశ్వర్లు, సమ్మెట సుబ్బరాజు, బయ్యారపు రామారావు, రాజా, చింత్రాల నాగయ్య, శాఖమూరి రవి, యూసుఫ్, కోల శీను, జహీర్, దొంతగాని జగన్, కోలపూడి యోహాన్, నారాయణ, మీరా, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి విరాళం అందజేసిన శివరాత్రి కవిత విద్యాసాగర్

సంస్థాన్ నారాయణపురం: (జనం సాక్షి):
నారాయణపురం మండలంలోని మల్లారెడ్డిగూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ రూ.30116 రూపాయల విరాళంను కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పందుల వెంకటేష్, పందుల నరసింహ, కొండ శీను, కొండ లింగస్వామి, బొంగు వెంకటేష్ ,పందుల నరేష్ ,పందుల జంగయ్య, రాజు, నరసింహ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జినుకుల కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



# మందకృష్ణ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ఎమ్మార్పీఎస్ మండలనాయకులు




**మునగాల, జనవరి 21(జనంసాక్షి):** మహాజననేత మందకృష్ణ మాదిగను రాళ్లతో కొట్టి చంపేస్తారని మాట్లాడిన మాలమహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక ఎస్సై బి ప్రవీణ్ కుమార్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకొట్ల నాగరాజు మాదిగలు హాజరై మాట్లాడుతూ, మా జాతి నాయకుడు సామాజిక న్యాయ స్ఫూర్తి ప్రదాత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ జరిగితే జనం రాళ్లతో కొట్టి చంపుతామని,సంఘ బహిష్కరణ చేయాలని, చంపుతామని బెదిరించినారని ప్రెస్ మీట్ లో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్ లు చట్టవిరుద్ధమైన వ్యాఖ్యలు చేసినందుకు వారిద్దరిపై హత్యాయత్నం కేసు తక్షణమే నమోదు చేసి ఇరువురిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ పక్షాన స్థానిక ఎస్సై బి ప్రవీణ్ కుమార్ కు దరఖాస్తు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల సంఘం పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాదిగ, మాజీ మండల ఉపాధ్యక్షులు మొలుగూరి వెంకటేశ్వర్లుమాదిగ, ఎమ్మార్పీఎస్ బరాఖత్ గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గుడిపాటి పెద్ద కనకయ్యమాదిగ, నేలమర్రి గ్రామ శాఖ అధ్యక్షులు మొలుగూరి శ్రీకాంత్ మాదిగ, మొలుగూరి ప్రదీప్, మేరిగ ముత్తయ్య, మేరిగ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవచ్చు..

## మల్లు లక్ష్మి .. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు..



**తుంగతుర్తి జనవరి 21 (జనంసాక్షి)** ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కోవడానికి ప్రజా పోరాటాలే శరణ్యమని దాని ద్వారానే తమ తమ హక్కులు సాధించుకోవచ్చని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఇంటింటా సిపిఎం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ప్రజల యొక్క బాధలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలోదొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ మోసపూరితమైన వాగ్దానాలను ఇస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు మోసపూరితమైన వాగ్దానాలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత అవి నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఉచితమైన హామీలను ఇస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తూ అధికారం చేపట్టాక ఒక ఇద్దరికీ హామీలు ఇచ్చి ప్రజలందరిని మోసం చేస్తున్నారని ప్రజలు చైతన్యంతో అనునిత్యం ప్రజల కోసం పోరాడే వారికి పట్టం కట్టాలని అన్నారు సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరుగుతున్నందున ఆ సభలో ప్రజా తీర్మానాలను పెట్టి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తులో పోరాటాలను రూపొందించి ఆ మహాసభల స్ఫూర్తితో ప్రభుత్వాన్ని ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు ఈ నెల 24వ తేదీన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం గారి జ్ఞాపక జ్యోతి స్మృతిని కొత్తగూడెం గ్రామం నుండి సంగారెడ్డి మహాసభలో పాల్గొనే జాతీయ నాయకులకు అందిస్తామని స్వరాజ్యం గారి జ్యోతి సభకు 24వ తేదీన కొత్తగూడెం గ్రామానికి ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు సిపిఎం పార్టీ నిత్యం ప్రజల కోసం ప్రజా పోరాటాల నిర్వహించి ఆనాడు జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నేటికీ దేశంలో ఉన్న 80 శాతం మంది పేద మధ్యతరగతి వర్గాల మేలు కోసం ప్రభుత్వాలు పనిచేయకుండా కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు ఈ దేశ సంపదను దోచిపెడుతుందని అలా జరగకూడదని సిపిఎం పార్టీ పోరాడుతుందని అన్నారు స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు దాటిన ఇంకా అనేకమందికి తినటానికి తిండిగాని ఉండడానికి గూడుగాని సరియైనటువంటి విద్య వైద్యం అందక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పార్లమెంటులో గాని శాసనసభలో గానీ సిపిఎం పార్టీ ప్రతినిధులు లేకపోవడం చేత ప్రజల పక్షాన మాట్లాడి నాయకులు కరువయ్యారని ఆవేదన చెందారు సిపిఎం పార్టీని పార్టీ పోరాటాలను ప్రజలు మద్దతిచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాసు పులుసు సత్యం కందాల శంకర్ రెడ్డి మండల కమిటీ సభ్యులు గడ్డం ఎల్లయ్య దేవరాజు ముత్తయ్య సోమయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ తోనే పార్టీలో ఉన్నత స్థానం -మాజీ మంత్రి ఆర్డీఆర్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): యువజన కాంగ్రెస్ తోనే కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థానం లభిస్తుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా కే బోల్ సీజన్-5 పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీలో ఉన్నతమైన గుర్తింపు లభిస్తుందన్నారు.భారత యువజన కాంగ్రెస్ కు మూలమైన యువశక్తిని వెలికి తీసేందుకు యంగ్ ఇండియా కే బోల్ సీజన్-5 కార్యక్రమం గొప్ప అవకాశమన్నారు.ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేష్,పట్టణ పార్టీ అధ్యక్షులు ఎండి.అంజద్ అలీ, నల్లగొండ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్ బేగ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి,నాయకులు రావుల రాంబాబు,పందిరి మల్లేష్, జమండ్ల సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా రవాణా.. ఆర్టీసీ బాధ్యత..

## బస్సు సర్వీసును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

## సురేందర్.. ఆర్టీసీ డిపో మేనేజర్..

**తుంగతుర్తి జనవరి 21 (జనంసాక్షి)** ప్రజా రవాణా ఆర్టీసీ బాధ్యతని అందుకోసం ప్రజా రవాణా లక్ష్యంగా ఆర్టీసీ బస్సులను నడుపుతున్నామని సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్ అన్నారు. మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సూర్యాపేట, తుంగతుర్తి వయా గొట్టిపర్తి మీదుగా హన్మకొండ వరకు నడపనున్న నూతన బస్సు సర్వీసులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గతంలో హనుమకొండ కు ఈ బస్సు సర్వీసులు ఉండేవని, కొన్ని కారణాలవల్ల బస్సు రద్దు కావడంతో ప్రజల అబిష్టం మేరకు మళ్లీ పునరుద్ధరించినట్లు తెలిపారు. అదేవిధంగా తుంగతుర్తి నుండి నకిరేకల్ హైవే మీదుగా దిల్సుఖ్ నగర్ వరకు బస్సు సర్వీసులను నడపనున్నట్లు తెలిపారు. ఈ బస్సు సర్వీస్ లను ప్రజలు వినియోగించుకుంటే మారుమూల ప్రాంతం నుండి సూర్యపేట కు వెళ్లకుండానే అర్వపల్లి మీదుగా హైదరాబాద్ మహా నగరానికి చేరుకోవచ్చని తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# రాంగ్ సైడ్ డ్రైవింగ్ ప్రమాదకరం




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్ లో వాహనదారులకు అవగాహన కల్పించారు. నిబంధనల ఉల్లంఘనలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చాలా ప్రమాదకరంగా మారుతుందన్నారు. గత నెల రోజులుగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తున్న 150కి పైగా వాహనదారులపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ముందుకెళ్లి యూ టర్న్ తీసుకోవాలంటే సమయం వృథా అవుతుందనే ఆలోచనతో రాంగ్ సైడ్ డ్రైవింగ్ ఎంచుకోవడం సరి కాదని సూచించారు.కొందరు రాంగ్ రూట్ లో వాహనాలకు ఎదురెళ్లి ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారని అన్నారు. వాహనదారులు రాంగ్ రూట్ ప్రయాణం చేయవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో వాహనదారులు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులు రైతుబంధు లబ్ధిదారుల ఎంపిక

నల్లగొండ టౌన్,జనవరి 21,జనం సాక్షి

నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాపాలనలో పారదర్శకథను పెంపొందించుటకు,లబ్ధిదారులు ఎంపికను సమర్ధంగా నిర్వహించుటకు ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు రైతుబంధు లబ్ధిదారుల ఎంపిక వంటి అంశాలపై వార్డు సభల నిర్వహణలో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు నుండి 12వ వార్డు వరకు నిర్వహించారు.ఈ వార్డు సభలో ప్రజలు తమ విన్నపాలని సమర్పించి, లబ్ధిదారులు తమ ఎంపిక చేసుకున్న పథకం చేరవేరుటకు వార్డు సభలు అనుకూలంగా ఉన్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. త్వరితగతిన తమ సమస్యలు నెరవేర్చాలని విన్నవించుకున్నారు. వార్డు కౌన్సిలర్లు వార్డులో ఎంపీక చేసిన అధికారులు సిబ్బంది పాల్గొని వార్డు సభ విశిష్టతను వివరించారు.ఈ వార్డు సభలో ఐదవ వార్డ్ కౌన్సిలర్ పున్న పవన్,4 వ వార్డు కౌన్సిలర్ ఆనంద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ ఇబ్రహీం, జానయ్య,వెంకన్న,వజ్జా రమేష్, వార్డులోని ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామ సభలో గందరగోళం..

# ప్రజా ప్రభుత్వం పై ప్రజా ఆగ్రహం

**ప్రజా ప్రభుత్వం పై ప్రజల తిరుగుబాటు**

**అర్హులకు సంక్షేమ పథకాలు రాలేదంటూ నిరసనలు**

**అధికారులను నిలదీస్తున్న ప్రజలు... తలలు పట్టుకుంటున్న అధికారులు**

**గ్రామ సభలలో అధికారుల జాప్యం... రేషన్ కార్డుల పై గందరగోళం**

**మర్రిగూడ మండల వ్యాప్తంగా తీవ్ర నిరసనల మధ్య కొనసాగిన గ్రామసభలు**





**మర్రిగూడ, జనవరి 21,( జనంసాక్షి)**

గ్రామ సభలో గందరగోళం... ప్రజా ప్రభుత్వం పై ప్రజా ఆగ్రహం మర్రిగూడ మండలలో జరుగుతున్న ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం మంగళవారం యరగండ్లపల్లి, శివన్నగూడెం ,లెంకలపల్లి, మర్రిగూడ,రాంరెడ్డిపల్లి గ్రామ సభ లలో గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి. 4 పథకాలకు దరఖాస్తుల స్వీకరణ,లబ్ధిదారుల ఎంపికను చేపడుతున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు దరఖాస్తులు స్వీకరించి గ్రామాల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఈ నెల 24 వరకు ఇది కొనసా గనున్నాయి. అయితే ఆరు గ్యారెంటీలు, రేషన్ కార్డుల కోసం ప్రజలు అధికారులను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. 4 పథకాలకు దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపికను చేపడుతున్న సభల్లో అధికారులకు, ప్రజల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంటున్నది అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం అందించే పథకాల జాబితాలో పేరు లేకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు, ప్రజలకు అధికారులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంటున్నది.

## ప్రజా పాలన గ్రామ సభలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం..





**భూదాన్ పోచంపల్లి, జనవరి 21(జనం సాక్షి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు రోజుల ప్రజాపాలన గ్రామ సభలను భూదాన్ పోచంపల్లి మండలం జాలాల్ పూర్ గ్రామం, మెహార్ నగర్ గ్రామం, పట్టణ కేంద్రంలోని 10వ వార్డులో ప్రజా పాలన గ్రామ సభను మంగళవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్నబియ్యం ఇవ్వబోతున్నామన్నారు. అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి రూ.12 వేలు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా ఇస్తామన్నారు. వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి రూ. 12000 ఇవ్వబోతున్నట్లు చెప్పారు. మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతో కట్టిస్తామన్నరు. ఈ నాలుగు రోజుల పాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయన్నారు. ఈ జనవరి 26కు కొంత మందికి మిగతా వారికి దశల వారీగా అమలు చేయబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శేఖర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సునంద, ఇంచార్జ్ తహసిల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో ఆర్ భాస్కర్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, కౌన్సెలర్ భోగ భానుమతి, మోటే రజిత, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్, డీసీసీ ఉపాధ్యక్షులు సామ మధుసూధన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తడక వెంకటేష్, కిసన్ సేల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ ఆగడాలు మితిమీరి పోతున్నాయి

**మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**



**నల్లగొండ టౌన్,జనవరి21,జనంసాక్షి**

ఒక పక్క కేటీఆర్ రైతు ధర్నాకు అనుమతి ఇచ్చినట్టే ఇచ్చి,అధికార పార్టీ ఒత్తిడితో నిరాకరించారని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆరోపించారు.మరొకపక్క నెలల తరబడి కాంగ్రెస్ ఫ్లెక్సీలు తొలగించని మున్సిపల్ అధికారులు,కేవలం బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సులనే ఎలా తొలగిస్తారని అన్నారు.ఫ్లెక్సీల తొలగింపు పై మున్సిపల్ కమిషనర్ ను అడుగడానికి వస్తే అధికార పార్టీ నేతల అనుచరులు వెంటవేసుకొని వచ్చి దాడులకు పాల్పడ్డారని చెప్పారు.ఐదేళ్లు ప్రశాంతంగా ఉన్న నల్లగొండను అశాంతి,అలజడలకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.పోలీసులు అధికార పార్టీ నేతలకు అంట కాగుతున్నారన్నారు.మున్సిపల్ ఛాంబర్ ఎదుట మా కార్యకర్తలతో ధర్నా చేస్తే కాంగ్రెస్ పార్టీకి అభ్యంతరం ఏమిటన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలోనే ప్రజలలో తీవ్ర వ్యతిరేకతపెరిగిందని,గ్రామసభల్లో అధికారులను ప్రజలు నిలదీస్తున్నారని పేర్కొన్నారు.ప్రజాపాలన అంటే ప్రశ్నించే గొంతుకులను నొక్కడమా.. అన్నారు.ప్రజలలో పెరుగుతున్న వ్యతిరేకతను చూసి కాంగ్రెస్ పార్టీకి ఏం చేయాలో తోయక భారాస పార్టీ నాయకులపై దాడులు చేస్తున్నారు.ఐదేళ్లలో నల్లగొండ మున్సిపాలిటీ ఏలా ఉందో ఇప్పుడు ఎలా ఉందో ప్రజలు గమనిస్తున్నారు.నల్లగొండలో కౌన్సిలర్లకు ఆత్మగౌరవం లేకుండా పోయిందని చెప్పారు. నల్లగొండలో మంత్రి అనుచరుల చుట్టే పాలనను మొత్తం నడిపిస్తున్నారని అన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై నేటికీ స్పష్టత ఇవ్వని ప్రభుత్వం ..?

**బీసీ రిజర్వేషన్లు 42 % కి పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి**

**బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ..**





**మిర్యాలగూడ, జనవరి 21 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం బిసి రిజర్వేషన్లు 42 శాతానికి పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా బీసీలు రాజకీయంగా ఎదగాలి అని ఆనాడు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చిన తర్వాత నేటికీ బీసీ రిజర్వేషన్లపై పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వకపోవడం వలన గ్రామ పంచాయతీలో ,వార్డ్ ఎన్నికలలో పోటీ చేయాలి అనుకుంటున్న బీసీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున బీసీ ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నది బీసీలు. బీసీలు ఓట్లు వేస్తేనే ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి వచ్చేది ఎన్నికల ముందు ఒకలా అధికారం వచ్చాక మరోలా ప్రభుత్వాలు ఉంటూ బీసీలను మోసం చేస్తున్నాయి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇచ్చిన మాట ప్రకారం బిసి రిజర్వేషన్లు 42%. కి పెంచకపోతే రాష్ట్రవ్యాప్తంగా మా ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే కార్యాలయాలు ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

## భూ నిర్వాసితులకు ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలి

**సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎరుకల నిరంజన్ గౌడ్**



**మర్రిగూడ, జనవరి 21,( జనంసాక్షి)**

భూ నిర్వాసితులకు ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు నిరంజన్ గౌడ్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.

## జనార్ధన్ దశ దిన కర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, జనవరి 21 (జనంసాక్షి):**

పట్టణ కేంద్రానికి చెందిన లవణం జనార్ధన్ దశ దిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరయ్యారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, గొరిగె నరసింహ, పున్న వెంకటేశం, ఎండి ఆమీర్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు మిర్యాల మల్లేశం, లవణం రాము, బొడ్డు అల్లయ్య, ఎండి ఆజాజ్, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి, ఎండి మోసబ్, బాసాని రాజు, మేడి రాజు, కర్రె శీను, ఎండి అంజాద్, భగవంతు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

